ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
మంగళవారం | 21 మే, 2024 | పేజీలు : 5



నేనున్నాను.. మీ పిల్లలందర్ని చదివిస్తా..

మెయిన్‌లో...

# నెలాఖరులోగా ధాన్యం కొనుగోళ్ళు పూర్తి



## ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ఈ నెలాఖరులోగా ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తామని రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. గత కొన్ని రోజులుగా రైతులు పడుతున్న ఆవేదనను ఆందోళన నేపద్యంలో సోమ వారం ఆయన పట్టణంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు ఎంతవరకు వచ్చాయని అధికారు లతో ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి వాటిని పరిష్క రించేందుకు కొనుగోలు కేంద్రాలను సందర్శించామని చెప్పారు. లారీల కొరత లేకుండా చూడాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అధి కారులను కోరారు. ధాన్యపు లోడుల ను వెంటనే ఖాళీ చేసి పంపించే విధంగా ఏర్పాట్లు చేయాలని రైసు మిల్లర్లతో మాట్లాడారు. ఎట్టి పరిస్థితుల్లో చివరి దాన్యపు గింజ వరకు ధాన్యపు కొనుగోలు పూర్తి చేయాలని ఆదేశించారు. తడిసిన ప్రతి గింజ కూడా ప్రభుత్వం కొనుగోలు చేసిందని ఈ విష యంలో రాజీ పడేది లేదని రైతులకు భరోసా ఇచ్చారు. రైతు లకు, రైస్ మిల్లర్లకు లారిల విషయంలో సమన్వయ అవగా హన లోపంతో కొన్ని సమస్యలు వచ్చిన మాట వాస్తవమేనని ఆయన ఒప్పుకున్నారు. దానికి తోడు ఎన్నికల ప్రవర్తన నియ మావళి ఆటంకంగా మారిందని చెప్పారు. రైస్ మిల్లులో ఇప్ప టికే ధాన్యం నిలువలు పేరుకుపోవడం, లారీల కొరతతో ధాన్యం తరలింపు ఆలస్యం అవుతుందని అన్నారు. అధికా రులు కోఆర్డినేషన్తో బాగా పనిచేస్తున్నారని ఆయన అన్నారు. అన్ని ఐకెపి పిఎసిఎస్ సెంటర్లలో ధాన్యం కొనుగోలను చాలా వేగవంతం చేసి పూర్తి చేస్తామని ఇకముందు ఎలాంటి సమస్యలు రావని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన నాగా ర్జున రైస్ మిల్లు వద్దకు వెళ్లి యజమానితో మాట్లాడి ధాన్యపు నిలువలను పరిశీలించారు. రైస్ మిల్లు యజమానులతో లారీ లను అన్లోడ్ చేసి వెంటనే పంపించాలని రైతులకు నష్టం జర గకుండా చూడాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షులు వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, జిల్లా సీనియర్ నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, పిఎసి ఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు భారత లవ కుమార్, గోరంటి శ్రీనివాస్ రెడ్డి, ఆర్జిపిఆర్ఎస్ జిల్లా కన్వీనర్ గునిగంటి రమేష్ గౌడ్, మండల పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యంలో నల్లగొండ జిల్లాకు మెరుగైన స్థానం

## జిల్లా కలెక్టర్




## దాసరి హరిచందన

**ప్రజాపక్షం /నల్లగొండ :** జిల్లాలో ఇంటింటికి తాగునీటి సరఫరా, పారిశుద్ధం, సెగ్రిగేషన్ షెడ్లని ర్వహణ, ఉపాధి హామీ అమలు వంటి పథకాలలో మెరుగైన స్థానంలో ఉందని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సెక్రటేరి యట్ కి చెందిన 26 మంది అసిస్టెంట్ సెక్షన్ అధి కారుల బృందం శిక్షణ కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లాలో ప్రజల సామాజిక, ఆర్థిక అంశాల అధ్యయన నిమిత్తం జిల్లాకు రాగా, సోమ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ వారితో ముఖాముఖి మాట్లాడారు. నల్లగొండ జిల్లాలో మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తున్నామని, పట్టణ ప్రాంతాలు మొదలుకొని, గ్రామీణ ప్రాంతా లలో సైతం నల్లా కనెక్షన్లు ఉన్నాయని తెలిపారు. జిల్లా లో ప్రజల జీవన పరిస్థితుల అధ్యయనం నిమిత్తం ఈనెల 20 నుండి 24 వరకు జిల్లాలోని ఎంపిక చేసిన గ్రామాలలో పర్యటించనున్నారు. నల్లగొండ మండలం అన్నెపర్తి, మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్, దామరచర్ల మండలం వాడపల్లి, చిట్యాల మండలం ఊరుమడ్ల, మును గోడు మండలం పలివేల గ్రామాలలో అక్కడి ప్రజల జీవన పరిస్థితులు, సామాజిక ,ఆర్థిక అంశాలతో పాటు అక్కడే బస చేయనున్నారు. కాగా ఈ బృందానికి నోడల్ అధికారిగా డిఆర్డిఓ నాగిరెడ్డి వ్యవహరించనున్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ. పూర్ణచంద్ర, డీఆర్డీఓ నాగిరెడ్డి, తదితరులు హాజరయ్యారు.

# ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతు జెండగే

**ప్రజాపక్షం/యాదాద్రి కలెక్టరేట్ :** పకడ్బందీగా ఎం.ఎల్.సి. ఎన్నికల నిబంధనలను అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే సెక్టార్ ఆఫీసర్లకు, పలు టీములకు సూచించారు. సోమవారం కలెక్టరేటు మీటింగ్ హాలులో వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నిక సందర్భంగా సెక్టార్ ఆఫీసర్లకు, ఎఫ్.ఎస్.టీ, స్పెషల్ వీడియో టీమ్స్, ఎం.సి.సి. టీములకు జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లా డారు.ఈనెల 27 వ తేదీన ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ జరుగుతుందని, భువనగిరి డివిజన్ సంబంధించి 22, చౌటుప్పల్ డివిజన్ సంబంధించి 15 కలిపి మొత్తం 37 పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ జరుగుతుందని తెలిపారు. భువనగిరి, చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారులు సహాయ రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరిస్తారని చెప్పారు.భువనగిరి డివిజన్ సంబంధించి 7784 మంది మహి ళలు, 12421 మంది పురుషులు, చౌటుప్పల్ డివిజన్ సంబం ధించి 5458 మంది మహిళలు, 8417 మంది పురుషులు కలిసి మొత్తం 34,080 మంది పట్టభద్రులు తమ ఓటును విని యోగించుకోనున్నారని తెలిపారు.ఎన్నికల నిర్వహణలో మొత్తం 12 మంది సెక్టార్ ఆఫీసర్స్, 6 ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు, 17 స్పెషల్ వీడియో టీములు, 17 ఎం.సి.సి. టీములు పర్యవేక్షిస్తాయని తెలియజేసారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు ఉండేలా సెక్టార్ ఆఫీసర్లు, బూత్ లెవల్ ఆఫీసర్ల ద్వారా ఓటర్లకు పోల్ స్లిప్స్ పంపిణీ పూర్తి అయ్యేలా చూడాలని చెప్పారు.డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి



పోలింగ్ కేంద్రాలకు సిబ్బందితో పాటు పోలింగ్ మెటీరియల్ సకాలంలో వెళ్లేలా, తిరిగి పోలింగ్ కేంద్రాల నుండి పోల్ అయిన మెటీరియల్ రిసెప్షన్ సెంటర్ కు చేరుకునేలా పర్యవే క్షించాలని సూచించారు. ఒక ప్రిసైడింగ్ అధికారి, ముగ్గురు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ విధులు నిర్వహి స్తారని, పోలింగ్ రోజున పోలింగ్ ప్రక్రియను నిశితంగా పరిశీ లించాలని, పోలింగ్ కేంద్రం చుట్టూ 200 మీటర్ల పరిథిలో ఎలాంటి ప్రచార కార్యక్రమాలు నిర్వహించకుండా, ఉల్లంఘ నలు జరుగకుండా చూడాలని అన్నారు.ప్రతి రెండు గంట లకు పోలింగ్ శాతం వివరాలు తెలుపాలని, సాయంత్రం పోలింగ్ సమయం ముగిసే 4 గంటల లోపు పోలింగ్ కేంద్రం లోపలికి వచ్చిన వారందరూ ఓటు వినియోగించుకునేలా చూడాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అతి క్రమించకుండా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు నిర్వహించే ర్యాలీలు, సభలు, సమావేశాలపై, బహుమతులు, కానుకలు, నగదు, మద్యం పంపిణీపై నిఘా టీములు క్షేత్రస్థాయిలో పర్య వేక్షించాలని, ప్రజాప్రాతినిథ్య చట్టం 1951 లోని అన్ని నిబం ధనలను పాటించాలని అన్నారు. ఎం.ఎల్.సి. ఎన్నికల విధు లలో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. 52 మంది పోటీ చేస్తున్న ఈ ఎన్నికలో జంబో బ్యాలెట్ బాక్సు వినియో గించడం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్ పాల్గొ నగా జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ నర్సిరెడ్డి, హరినాథరెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు.

## పిడిఎస్ రైస్ అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులు అరెస్ట్



3 లో

## ఆర్థిక సాయం అందజేత

**ప్రజాపక్షం/చింతపల్లి :** మండల పరిధిలోని ఘుడియగౌరారం గ్రామానికి చెందిన నారిమళ్ళ నాగార్జున ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. దీంతో ఘుడియగౌరారం సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి ఉజ్జిని అంజల్‌రావు ఆధ్వర్యంలో సోమవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుబూతిని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ గ్రామశాఖ పదివేల రూపాయల ఆర్థిక సాయాన్ని మృతుడి కుటుంబానికి అందించారు. నాగార్జున కుటుంబానికి అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల రామకృష్ణ, జర్పుల సత్తయ్య, జర్పుల మల్లేష్, బాధం మల్లేష్, ఆమనిగంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వెలగని హైమాస్ట్ లైట్లు పట్టించుకోని అధికారులు



**ప్రజాపక్షం/నందికొండ :** నందికొండ మున్సిపాలిటీలో ప్రధాన కూడళ్ళ వద్ద ఉన్న హైమాస్ట్ లైట్స్ వెలగక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో ఇళ్లలో నుంచి బయటకు రావాలంటేనే కష్టంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. ఎప్పుడో రెండు సంవత్సరాల క్రితం కొన్ని రోజులపాటు వెలిగిన లైట్లు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్నాయి అవి వెలగక సంవత్సరాలు గడుస్తున్నా వాటి స్థానంలో కొత్త లైట్లుఏర్పాటు చేసిన పాపాన పోలేదని రాత్రి సమయంలో ఇళ్లలో నుంచి బయటకు రావాలన్నా, బస్సు దిగి ఇంటికి చేరుకోవాలన్న తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వారు తెలిపారు. కాలనిలో విషపురుగుల సంచారం అధికంగా ఉండడంతో పొద్దుపోతే ఇళ్లలోనుంచి బయటకు రాలేకపోతున్నామని ఎవరికి ఎప్పుడు ఏప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నట్లు చెబుతున్నారు. ప్రస్తుతం వర్షాలు అధికంగా కురుస్తుండంతో పాటు, పగలు ఎండ వేడిమి కూడా అధికంగా ఉండడంతో విషపురుగులు ఎక్కువ గా వస్తున్నట్లు చెబుతున్నారు. అంతేగాకుండా చినుకు పడితే తమ పరిస్థితి చీకటి లోనేనని దీంతో ఏమి చేయాలో దిక్కుతోచడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ప్రధాన కూడళ్ళ వద్ద ఉన్న హైమాస్ట్ లైట్లు వెలిగేవిధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## మల్లన్నకు సిపిఎం మద్దతు



**ప్రజాపక్షం/మోతె :** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సిపిఎం రాష్ట్ర పార్టీ నిర్ణయంతో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మద్దతు తెలుపుతున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సిపిఐ(ఎం) కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మతోన్మాద బిజెపి అభ్యర్థిని ఓడించాలని పట్టభద్రులను కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, సభ్యులు కక్కిరేణి సత్యనారాయణ, గంటగాని ఏసు, కిన్నెర పోతయ్య, మల్లయ్య, శ్రీను, వెంకన్న, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్లు పెంచాకే స్థానిక ఎన్నికలు జరపాలి

**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** లోకసభ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నందున రాష్ట్రంలో సమగ్ర కులగనణ చేపట్టి బిసి రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ సిఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామిమేరకు సమగ్ర కులగణన చేపట్టాలన్నారు. కులగణన చేపట్టడానికి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 26ను విడుదల చేసి కులగణన చేపట్టడానికి రూ.150 కోట్ల బడ్జెట్ ను కూడా విడుదల చేసిందని గుర్తు చేశారు. ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకుని ఎన్నికలకు ముందే విడుదల చేసిన జీవో 26 ప్రకారం తక్షణమే కులగణన ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కులగణన చేపట్టిన తర్వాతనే గ్రామపంచాయతీ, మండల, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. కులగణన లేకుండా, బీసీ రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే బీసీలు రాజకీయంగా తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీ కులగణన చేసి రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని బీసీలు విశ్వసించి రాష్ట్రంలో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొచ్చారని గుర్తు చేశారు. సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యలిజాల వెంకటేశ్వర్లు, బోళ్ల నాగరాజు, గండిచెర్వు చంద్రశేఖర్, అనిల్, చెర్రీ పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను గెలిపించుకునే బాధ్యత మనదే



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** నల్లగొండ,వరంగల్,ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కృషి చేయాలని నల్లగొండ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా సోమవారం నల్లగొండ లోని మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో నల్లగొండ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఓటున్న ప్రతి గ్రాడ్యుయేట్ వద్దకు వెళ్లి మన అభ్యర్థికి ఓటు వేసే విధంగా చూడాలన్నారు. ఈనెల 27న జరిగే పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తీన్మార్ మల్లన్నను మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలిపించుకునే విధంగా కృషి చేయాలని, పట్టణంతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ప్రతి బూత్ లో ప్రచారం చేపట్టాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అనేక అక్రమాలను ప్రశ్నించిన వ్యక్తికి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో టికెట్ ఇచ్చిందని పేర్కొన్నారు. ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని పేర్కొన్నారు. పార్టీ కోసం పనిచేసిన పార్టీ శ్రేణులకు స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. సమావేశంలో నల్లగొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య,ఎంపీపీ మనిమద్దె సుమన్, కనగల్ జడ్పిటిసి చిట్ల వెంకటేశం, నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పిఎసిఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జూలకంటి వెంకట్ రెడ్డి,తీన్మార్ మల్లన్న టీం ఇన్చార్జి కొప్పు ప్రవీణ్, నాయకులు డాక్టర్ ఏఏ ఖాన్, దుబ్బ రూపా అశోక్ సుందర్, సూరెడ్డి సరస్వతి, నాగమణి రెడ్డి, లలిత, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు,యువజన కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో విజయఢంఖా మోగింస్తాం




**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి :** గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో 4 సార్లు బిఆర్ఎస్ గెలిచి విజయడంఖా మోగించామమని, ఈ సారి కూడా విజయం సాధిస్తామని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే భూపాల్రెడ్డి క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి లతో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అమలు కానీ, సాధ్యం కానీ హామీలు ఇస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నాయని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న మోసం ప్రజలందరికి అర్థమైందన్నారు. మోడీ గుజరాత్ సీఎంగా ఉన్నప్పటి నుంచీ గుజరాత్లో ప్రతి ఏడు పేదరికం పెరుగుతూనే ఉందని, దేశంలో మోడీ ప్రధాని అయిన తర్వాత పేదరికం పెరిగిందని, ఆకలితో ఎంతో మంది చనిపోతున్నారన్నారు. మంత్రి, కోమటిరెడ్డి లాంటి చిల్లర వ్యక్తి గురించి మాట్లాడటం వేస్ట్ అని, అతను నిలకడ లేని వ్యక్తి అన్నారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఓటర్లు ఆలోచన చేసి ఓటయ్యాలని, చైతన్యం, పోరాటాల ఖిల్లా నల్లగొండ పట్టభద్రులు బిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి ని గెలపించాలని కోరారు. కెసిఆర్ ఉద్యోగాలు భర్తీ చేస్తే, వాటి అపాయింట్మెంట్ కాపీలను పంచుతూ రేవంత్ రెడ్డి పచ్చి అబద్ధాలు అడుతున్నాడన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్రెడ్డి, బక్క పిచ్చయ్య, చీర పంకజ్ యాదవ్, మందడి సైదిరెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** కామ్రేడ్ జన్నుసార్ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పుల్లారెడ్డి నగర్‌లో జన్నుసార్ మూడవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి పేద, రైతులు, దళిత, గిరిజనులు, వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో ఉద్యమాలను నిర్వహించారని గుర్తు చేశారు. దేశంలో అగ్రవర్ణ భూస్వాములు ఉత్పత్తి సాధనాలను తమ గుప్పిట్లో పెట్టుకోని ప్రజలను దోపిడి చేస్తున్నారని గుర్తించి వారికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసి ఎన్నో ఉద్యమాలను చేపట్టి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, నాయకులు పేర్ల నాగయ్య, చంద్రకళ, ఎస్‌కె సయ్యద్, లింగన్న, హుస్సేన్, ప్రభాకరాచారి, రేణుక, జయమ్మ, శేశగిరి, నారాయణ పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి విరాళం ప్రకటించిన మున్సిపల్ ఛైర్మన్



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** పట్టణంలో ముత్యాలమ్మ దేవాలయ నిర్మాణానికి మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు భార్గవ్ రూ.1,54,116 విరాళాన్ని సోమవారం ప్రకటించారు. ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు చేపడుతున్న అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. తొలుత కమిటీ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ భార్గవ్ మాట్లాడుతూ తిరునగరు గంగాధర్, రమేష్, రాజేష్‌ల జ్ఞాపకార్థంగా దేవాలయ నిర్మాణానికి విరాళం అందించడం జరుగుతుందన్నారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు భక్తిభావాన్ని అలవరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ మెరుగు రోశయ్య, ఆలయ కమిటీ సభ్యులు కోల సైదులు, కోశాధికారి కె.రామస్వామి, సభ్యులు బంటు శ్రీనివాస్, దుర్గయ్య, లింగంపల్లి శ్రీనివాస్, నక్క భిక్షం, సంజీవ్, రవి, మామిడాల ఎల్లమ్మ, రాము తదితరులు పాల్గొన్నారు.

## రాజనీతి శాస్త్రంలో మల్లిఖార్జున్‌కు పిహెచ్‌డి పట్టా



**ప్రజాపక్షం/చింతపల్లి :** నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామ ఎంపిటిసి చెట్టుపల్లి కృష్ణమ్మ, రాములు దంపతుల కుమారుడు మల్లిఖార్జున్ ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి రాజనీతి శాస్త్ర విభాగంలో పిహెచ్‌డి పట్టా అందుకున్నారు. పొలిటికల్ సైన్స్ విభాగంలో అంతర్జాతీయ సంబంధాల అధ్యయనంలో భాగంగా ఈశాన్య భారతంలో సాయుధ దళాల తిరుగుబాట్లు, దేశ అంతర్గత భద్రతకు సవాళ్లు అనే అంశం పై చేసిన పరిశోధనకు గాను తాజాగా ఆయనకు విశ్వవిద్యాలయం పిహెచ్‌డి పట్టా ప్రధానం చేసింది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో రాజనీతి శాస్త్ర విభాగం ఆచార్యులుగా పనిచేస్తున్న ప్రొఫెసర్. జి.రాంరెడ్డి పర్యవేక్షణలో ఐదేళ్లుగా పరిశోధన చేసి, పరిశోధన గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి అందించారు. దీంతో యూనివర్సిటీ ఆయనకు పిహెచ్‌డి పట్టా ప్రధానం చేసింది. పేదరికంతో వ్యవసాయ కూలీలుగా పనులు చేస్తూ, ఎంతో కష్టపడి తనను చదివించిన తల్లిదండ్రులకు, పిహెచ్‌డి పూర్తి చేయుటకు తోడ్పాటునందిచిన వర్సిటీ ఆచార్యులు, సహకరించిన మిత్రులు, శ్రేయోభిలాషులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. డా. బి.ఆర్. అంబేడ్కర్ స్ఫూర్తితో పిహెచ్‌డి పూర్తి చేసి తన కలలను నెరవేర్చుకున్నానని ఆయన తెలిపారు. ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పిహెచ్‌డి పట్టా అందుకోవడం చాలా సంతోషంగా ఉందని మల్లిఖార్జున్ తెలిపారు.

## డిపాజిట్ డిడిలు తిరిగి ఇవ్వాలి



**ప్రజాపక్షం /నిడమనూరు :** గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గొర్రెల పంపిణీ కోసం యాదవులు డిపాజిట్ చేసిన డిడిలను తిరిగి ఇవ్వాలని కోరుతూ మండల పరిధి రాజన్న గూడెం గ్రామానికి చెందిన యాదవులు సోమవారం కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు, బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గొర్రెల పంపిణీ కోసం అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించడంతోపాటు డిపాజిట్లను సైతం స్వీకరించడం జరిగింది. ఇందులో భాగంగా మండల పరిధి రాజన్న గూడెం గ్రామానికి చెందిన 61 మంది లబ్ధిదారులు ఒక్కొక్కరు 42,750 రూపాయల డిడిలను అందజేయడం జరిగింది, డిడిలు చెల్లించి ఆరు నెలలు అవుతున్న గొర్రెల పంపిణీ జరగకపోవడంతో డిడిలు కట్టేందుకు తెచ్చిన అప్పులు భారంగా మారుతున్నందున తమ తమ డిపాజిట్లను వెనక్కు ఇవ్వాల్సిందిగా వారు కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

## అమరుల కుటుంబాలకు న్యాయం జరుగుతుంది



ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రాష్ట్రంలో అమరులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తారని నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు షేక్ సైదా అన్నారు.సోమవారం పట్టణంలోని టౌన్‌హాల్ నందు తెలంగాణ మలిదశ అమరుడైన సోమగాని భరత్‌గౌడ్ 11వ వర్ధంతి సందర్భంగా సైదా భరత్‌గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అమరవీరుల కుటుంబాలను గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అమరవీరుల కుటుంబాలకు 250 గజాల స్థలం,ఇంటి నిర్మాణం చేయించడం జరుగుతుందన్నారు.గౌడ సొసైటీ ప్రెసిడెంట్ వల్లపుదాసు కృష్ణగౌడ్ మాట్లాడుతూ సోమగాని భరత్‌గౌడ్ కుటుంబానికి పట్టణ గౌడ సంఘం నుండి తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే ప్రతి ఒక్క హామీని అందేలా చూస్తామని తెలియజేశారు.నివాళులర్పించిన వారిలో జక్కుల మల్లయ్య,కోలపూడి యోహాన్, సోమగాని నరసింహ గౌడ్,దారా బాబు రావు,జాన్‌సైదా,ఎం.డి ఖాజా,మొయినుద్దీన్,బంటు సైదులు,బెంజిమెన్, మీరా బాషా ఉన్నారు.

## వాసవివనితా క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ నర్సుల దినోత్సవం

ప్రజాపక్షం/నేరేడుచర్ల : వాసవి,వాసవి వనితా క్లబ్ వారి ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ నర్సుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నర్సులను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో డాక్టర్ నాగిని,వాసవిక్లబ్ అధ్యక్షులు గెల్లి నరసింహారావు, కార్యదర్శి జులూరు అశోక్, ట్రెజరర్ తాళ్లూరి శ్రీనివాస్, వనితక్లబ్ అధ్యక్షురాలు గెల్లి లక్ష్మీ ప్రసన్న,జోన్ చైర్మన్లు కొత్త లక్ష్మణ్, వీరవెల్లి లత పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు చేయూత



ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : హైదరాబాద్‌లో టాస్క్‌ఫోర్స్ సౌత్ జోన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న పట్టణానికి చెందిన షేక్ జాకీర్ హుస్సేన్ తన కుమారుడు రేహాన్ జన్మదినం సందర్భంగా ఓపెన్ఐస్ సొసైటీ ఆధ్వర్యంలో అరబీ మదర్సా ఉర్దూ పాఠశాల, జామీఅతుల్ మూమినాత్ ఖాస్మియా విద్యార్థిని, విద్యార్థులకు నిత్యవసరాలను,200 మంది పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఓపెన్ ఐస్ సొసైటీ సభ్యులు సులువ శ్రీను,షేక్ దస్తగిరి, సులువ చందు, కొడిమెల లక్ష్మణ్,వల్లపుదాసు కృష్ణ, పిల్లి శివశంకర్, కలామ్, సంపత్‌కుమార్,దగ్గుపాటి రమేష్ పాల్గొన్నారు.

# పిడిఎస్ రైస్ అక్రమంగా తరిస్తున్న వ్యక్తులు అరెస్ట్




ప్రజాపక్షం /నల్లగొండ : జిల్లాలో పలు రైస్ మిల్లులు పిడిఎస్ బియ్యం ను ప్రభుత్వ గోదాం నుంచి నేరుగా మిల్లులకి అక్రమంగా దారి మళ్లించి లబ్ధి పొందుతున్న పలువురిని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ చందనా దీప్తి తెలిపారు. వారి నుంచి 749 బస్తాల పీడీఎస్ రైస్ను పట్టుకుని మిల్లును సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ పూర్తి వివరాలను వెల్లడించారు. ప్రజా సంక్షేమం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ పేద ప్రజలకు అందకుండా పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నల్లగొండ జిల్లా టాస్క్ ఫోర్స్ టీం, పెద్దవూర పోలీస్ స్టేషన్ సిబ్బంది సమన్వయంతో పెద్దవూర మండలం పరిధిలోని తెప్పల మడుగు స్టేజ్ వద్ద అమ్మ రైస్ మిల్లు లో పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉన్నాయనే సమాచారం మేరకు రైస్ మిల్ వద్దకు వెళ్ళి తనిఖీ నిర్వహించామన్నారు. మిల్లులో 749 బస్తాల రేషన్ బియ్యం పట్టుకున్నామని, మిల్లులోని పైపులో కూడా మరింత రైస్ ఉన్నట్లు గుర్తించామని, అక్రమ రవాణాకు వినియోగించిన రెండు లారీలను, మిల్లును కూడా సీజ్ చేసినట్లు తెలిపారు. అమ్మ రైస్ మిల్ యజమాని మల్లిరెడ్డి రామానుజరెడ్డి, అనుముల మండలం వీరయ్యనగర్కు చెందిన సివిల్ సప్లై స్టేజ్ 2 కాంట్రాక్టర్ బూరుగు శ్రీనివాసులు, హాలియాకు చెందిన కుక్కడపు రమేష్, నల్గొండ మండ మండలం మర్రిగూడకు చెందిన టీఎస్డబ్ల్యూసీ గోడౌన్ల సూపర్వైజర్ పేర్ల శ్రీకాంత్, నల్లగొండ వీటీఎస్ శ్రీనివాసకాలనీకి చెందిన ఎస్డబ్ల్యూసీ గోడౌన్ సూపర్వైజర్ లింగాల మల్లేష్, మిర్యాలగూడ రెడ్డికాలనీకి చెందిన అకౌంటెంట్ వెంపటి సంతోష్కుమార్, పీఏపల్లి మండలం తిరుమలగిరికి చెందిన క్యాషియర్ లింగంపల్లి సైదులు, హాలియా ప్రతాప్నగర్కు చెందిన లారీ డ్రైవర్ ఎర్ల ఆంజనేయులుపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించామన్నారు. బియ్యం వేర్ హౌస్ కార్పొరేషన్ గోడౌన్ లో పని చేస్తున్న కొందరు అక్రమార్కులు రైస్ మిల్లర్స్ తో కుమ్మక్కై ప్రభుత్వ గోదాం నుంచి నేరుగా ఇతర మిల్లులకి తరలించి వాటిని మిల్లర్లు వేరే బ్యాగులలో ప్యాక్ చేసి తిరిగి అవే బియాన్ని ప్రభుత్వంకి సీఎంఆర్ రైస్ సరఫరా చేస్తున్నారన్నారు. పేద ప్రజల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పక్కదారి పట్టించినా, ప్రజల ఆహార భద్రతకు భంగం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అవసరమైతే పీడీ ఆక్ట్ చట్టం ఉపయోగించి నేరాలను అదుపు చేస్తామన్నారు. పీడీఎస్ రైస్ను రవాణా చేస్తున్న తీరును ఎస్పీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో ఏఎస్పీ రాములు నాయక్, ఎస్పీ డీఎస్పీ రమేష్, టాస్క్ ఫోర్స్ సీఐ సైదులు, సిబ్బంది ఉన్నారు.

# లక్ష్యసాధనకు కృషి చేయాలి

ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ : ప్రభుత్వ సాంఘిక సంక్షేమ, గిరిజన వసతి గృహాలలో ఉంటూ కష్టపడి చదివి పదవ తరగతి ఫలితాలలో 10 జిపిఏ సాధించిన విద్యార్థిని విద్యార్థులను నల్గొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అభినందించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంసా పత్రం, జ్ఞాపికలను అందించారు. విద్యార్థులు చిన్నప్పటినుండి కష్టపడి చదివి మంచి ప్రతిభ సాధించి భవిష్యత్తులో సమాజంలో ఉన్నత స్థానం పొందాలని, ఒక గొప్ప లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యసాధనకు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ హాస్టల్లలో ఉంటూ కష్టపడి చదివి పదికి పది జీపీఏ సాధించడం సంతోషకరమని, వీరిని ఆదర్శంగా తీసుకుని ఇతర విద్యార్థులు సైతం బాగా చదివి మంచి మార్కులు పొందాలని కోరారు.కష్టపడి చదివిన వారికి భవిష్యత్తు బాగుంటుందని, చదువుతోనే మన జీవితంలో ఊహించని మార్పులు వస్తాయని, ప్రతి ఒక్కరూ ఇలాగే కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ కోరారు.10 జిపిఏ సాధించిన వారిలో గిరిజన సంక్షేమ హాస్టల్ లో చదివిన రమావత్ సర్దార్, పాల్య సహారా(బాలి), వద్యా అరవింద్, ఎస్సి సంక్షేమ హాస్టల్లో చదివిన ఇరావురి అక్షర, చలమల పుష్పరిణి, అయేషా అంజుమ్ లు ఉన్నారు.కరోనా సమయంలో అకాల మరణం చెందిన మునుగోడు తహసిల్దార్ సునంద పేరు మీద తన భర్త లక్ష్మారెడ్డి 10 జీపీఏ సాధించిన ముగ్గురు ఎస్సీ సంక్షేమ విద్యార్థినీ విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ,హౌసింగ్ పి డి రాజ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

**ఉప ఎన్నికల పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ఆమోదం :**

నల్లగొండ,వరంగల్,ఖమ్మం శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్ కు నల్లొండ జిల్లాలో 95 పోలింగ్ కేంద్రాలు, 2 ఆక్సిలరి పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు పంపించిన ప్రతిపాదనలకు కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదం తెలిపినట్లు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరి చందన తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నుండి ఉత్తర్వుల కాపీ అందిందని, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అనుమతించిన పోలింగ్ కేంద్రాల జాబితాను అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో మండల తహసిల్దార్ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలలో ప్రచురించనున్నట్లు ఆమె వెల్లడించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించాలి



ప్రజాపక్షం / హాలియా : పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం హాలియాలోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో పట్టభద్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యావేత్త సామాజిక అవగాహన కలిగిన తమ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డిని గెలిపించి నిరుద్యోగుల గొంతుకగా శాసనమండలిలో వినిపించే అవకాశం ఆయన కల్పించాలని కోరారు. అమలు చేయలేని వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి పట్టభద్రుల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, గువ్వల బాలరాజు, రామ్ చందర్ నాయక్, రాజీవ్ సాగర్, కడారి అంజయ్య, పురుషోత్తం, సుందర్ రెడ్డి, కూరాకుల వెంకటేశ్వర్లు, వర్ర వెంకటరెడ్డి, వద్దే సతీష్ రెడ్డి ,నల్గొండ సుధాకర్, రమణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాపక్షం / మిర్యాలగూడ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ హరిబాబు సోమవారం పరిశీలించారు. జడ్పి బాలికల ఉన్నతపాఠశాల, బకల్‌వాడి పాఠశాల, తాళ్లగడ్డలోని జడ్పిహైస్కూల్, నాగార్జున డిగ్రీ కళాశాల, ఈదులగూడలోని ఎంపీపీఎస్‌లో పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలను కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో బీఎల్‌వోలు, అంగన్‌వాడీలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మీ , కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గందరగోళంగా టెట్ పరీక్షా కేంద్రాల కేటాయింపు

ప్రజాపక్షం / మిర్యాలగూడ : ఉపాధ్యాయ నియామక, పదోన్నతుల కోసం విద్యాశాఖ అధికారులు నిర్వహించనున్న టెట్ పరీక్ష కేంద్రాల కేటాయింపు అస్తవ్యస్తంగా, గందరగోళంగా ఉన్నాయని బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరద్‌నాయక్ అన్నారు. సోమవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలను అభ్యర్థులు కోరుకున్న విధంగా వారి సొంత జిల్లాలకు కేటాయించాల్సి ఉన్నప్పటికీ ఆయా నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా హైదరాబాద్, రంగారెడ్డి, ఖమ్మం, సంగారెడ్డి, మల్కాజ్‌గిరి, వరంగల్ జిల్లాలకు కేటాయించారని చెప్పారు. పరీక్ష ఆన్‌లైన్ జరుగుతుందని, సూర్యాపేట, నల్లగొండ, కోదాడ, మిర్యాలగూడ ప్రాంతాల్లో ఆన్‌లైన్ పరీక్ష నిర్వహణకు అవకాశం ఉన్నప్పటికీ దూర ప్రాంతాలకు పరీక్షా కేంద్రాలను కేటాయించి ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇప్పటికే విద్యాశాఖ ఉన్నతాధికారుల తప్పిదాల వల్ల ఉపాధ్యాయ వర్గం ఆందోళనతో ఉందని, మరోసారి పరీక్షా కేంద్రాల అస్తవ్యస్త కేటాయింపుతో ఉపాధ్యాయులు విద్యాశాఖ తీరుతో ఆగ్రహంగా ఉన్నారన్నారు. ఉపాధ్యాయ పదోన్నతుల్లో ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్‌కు టెట్ పరీక్ష పాస్ కావాలనే నిబంధన లేకపోయినప్పటికీ ముందస్తు ప్రకటన విద్యాశాఖ అధికారులు చేయకపోవడంతో వేలాది మంది ఉపాధ్యాయులు ఆందోళనతో టెట్ పరీక్ష కోసం దరఖాస్తులు చేసి ఆర్థికంగా నష్టపోయారని పేర్కొన్నారు. పరీక్షా రాయడానికి వ్యయ ప్రయాసలకోర్చి ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు తక్షణం స్పందించి టెట్ పరీక్షా కేంద్రాలను సొంత జిల్లాలకు లేదా సమీప జిల్లాలకు కేటాయించాలని కోరారు.

## పట్టభద్రులను నడిరోడ్డు మీద వదిలేసిన పల్లా



ప్రజాపక్షం/ శాలిగౌరారం : నల్లగొండ,వరంగల్ ,ఖమ్మం, పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు వేముల గోపీనాథ్ అన్నారు. సోమవారం రోజు శాలిగౌరారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని, 400 సీట్లు ఇవ్వాలని ప్రచారం చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ అభ్యర్థికి పట్టభద్రులు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.ఆరు సంవత్సరాల పాటు పట్టభద్రులకు అండగా ఉండాలని పల్లా రాజేశ్వర్ రెడ్డిని గెలిపిస్తే మూడు సంవత్సరాల కాలంలోనే రాజీనామా చేసి పట్టభద్రులను నడిరోడ్డు మీద వదిలేశారన్నారు. తీన్మార్ మల్లన్న ఎందుకు జైలుకుపోయిండు, మల్లన్న పై ఎన్ని కేసులు ఉన్నాయో వీటికి కారణం ఎవరో పట్టభద్రులకు తెలుసునన్నారు.మూడు ఉమ్మడి జిల్లాల్లో 34 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 32 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారని, బలమైన క్యాడర్ కాంగ్రెస్ పార్టీకి ఉందని, పట్టభద్రులంతా తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకుందామని తెలిపారు.

## మల్లన్నను ఎమ్మెల్సీగా గెలిపించాలి



ప్రజాపక్షం/సూర్యాపేట : వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ భవన్‌లో జిల్లా కార్యదర్శివర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాసన మండలి ఎన్నికల్లో సిపిఎం పార్టీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి రాష్ట్ర కమిటీ నిర్ణయంతో మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో లౌకిక విలువలు, ప్రజాస్వామ్యం కోసం ఇండియా బ్లాక్ భాగస్వామి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు గుర్తు చేశారు. పట్టభద్రులైన ఓటర్లు మతోన్మాద బిజెపికి బుద్ధిచెప్పే విధంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి, కొలిశెట్టి యాదగిరి రావు, మట్టిపెల్లి సైదులు, కోట గోపి తదితరులు పాల్గొన్నారు.

# అయిలి అంజయ్య మృతి సిపిఐకి తీరని లోటు

యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ

**ప్రజాపక్షం/మోటకొండూరు:** అయిలి అంజయ్య మృతి సిపిఐ పార్టీకి, అతని కుటుంబానికి తీరని లోటు అని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ అన్నారు. ఆయన సోమవారం మోటకొండూరు మండలంలోని ఇక్కుర్తిలో గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రాత్రి మృతి చెందిన అయిలి అంజయ్య మృత దేహానికి సిపిఐ మండల కార్యదర్శి, సహాయ కార్యదర్శి గాదగాని మాణిక్యం, ఆలేటి బాలరాజులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సంతాపసభలో సత్యనారాయణ మాట్లాడుతూ అయిలి అంజయ్య కుటుంబమే కమ్యూనిస్టు పార్టీకి అంకితమై పూర్తిగా గ్రామంలో ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన ముందుండి పనిచేసిన నాయకుడని, సిపిఐ పార్టీలో కీలక పాత్ర పోషించి ఆలేరు ప్రాంతంలో ప్రజా సమస్యలపై పోరాటాలు చేసిన నాయకుడని అన్నారు. ఆయన సేవలను కొనియాడారు. సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు పేరపు రాములు, మండల కార్యవర్గ సభ్యులు బీరకాల మల్లేష్, దడిగె రాములు, గ్రామ శాఖ కార్యదర్శి బోదుగే దేవేందర్ ,అయిలి రాజేశ్వర్, బోలగాని అశోక్, గవ్వల శీను, దడిగ శ్రీశైలం, కందుల మహేష్, కేమోజు బ్రహ్మచారి, సిర బోయిన అంజయ్య, అయిలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ సరఫరాలో అంతరాయం

మోటకొండూరు ఏఈ విజయ్

**ప్రజాపక్షం/మోటకొండూరు:** మోటకొండూరు మండలంలోని వివిధ గ్రామాలలో విద్యుత్ స్థంబాలు మధ్య చెట్ల కొమ్మలు తగులుతుండడంతో విద్యుత్ సరఫరాలో లోవోల్టేజీల వల్ల మోటర్లు కాలిపోతున్నాయని, రైతులకు ఇబ్బందులు తొలగించాలని వివిధ గ్రామాలలో సరఫరా నిలిపి చెట్ల కొమ్మలు తొలగిస్తున్నట్లు మోటకొండూరు ఏఈ విజయ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22న దిలావర్ పూర్, ఇక్కుర్తి, చాద, తేర్యాల, మాటూర్, 23న వర్గూర్, దుర్శగానిపల్లి, రాయికుంటపల్లి, మేడికుంటపల్లి, నాంచారిపేట, కదిరేణిగూడెం, చందేపల్లి, చామాపూర్, అమ్మనబోలు, 24న ఆరే గూడెం,గిరబోయిన గూడెం, మోటకొండూరు టౌన్,కాటేపల్లి, చందేపల్లి, కొండాపురం గ్రామాల్లో ఉదయం 8గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు గమనించాలని ఏఈ విజయ్ తెలిపారు.

## 22న కళ్యాణోత్సవం

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం వెంకటాపురం గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీమత్సగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో శ్రీనృసింహస్వామి జయంతి సందర్భంగా తేది: బుధవారం ఉ.8.30ని.లకు స్వామి వారికి 108 కలశాలతో అభిషేకం, ఉ.10.00 గం.లకు కళ్యాణ మహోత్సవం, ఉ.11.00 గం.లకు లక్షపుష్పార్చన. మ.12.00గం.లకు పల్లకీ ఊరేగింపు సేవ, తదుపరి భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆలయ ఈవో ఎస్. మోహన్ బాబు తెలిపారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

**ప్రజాపక్షం/వలిగొండ:**వలిగొండమండల కేంద్రంలో పోలీసులు వాహన తనిఖీలు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఎస్ఐ డి.మహేందర్ మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్ ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపైచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సరుకులు అందజేత

**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మున్సిపాలిటీ లోని 6వ వార్డులో రాపోలు సాంబమ్మ అనే నిరు పేద మహిళ మరణించిన విషయం తెలుసుకున్న గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులువారి ఇంటికి వెళ్ళి బియ్యం,సామాను అందజేశారు. పున్న భిక్షమయ్య, రావిరాల రాజేంద్రప్రసాద్,తిరందాసునందు,ఏలేసుధాకర్,సరికొండ వెంకన్న,రుద్రయాదగిరి,గుర్రంఅంజయ్యఉన్నారు

# ఆనాడు మిత్రులు.. నేడు ప్రత్యర్థులు

ఎంఎల్‌సీ ఎన్నికల పోటీలో అభ్యర్థులు







**ప్రజాపక్షం/యాదాద్రిభువనగిరి:** నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎంఎల్సీ స్థానానికి ఈ నెల 27న పోలింగ్ జరగనుంది. ఈ స్థానానికి మొత్తం 52 మంది పోటీలో ఉన్నారు. అందులో ప్రధాన పార్టీలు కాంగ్రెస్ నుండి తీన్మార్ మల్లన్న, బిఆర్ఎస్ నుండి ఏనుగుల రాకేశ్ రెడ్డి, బిజెపి తరపున గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిలు పోటీ చేస్తున్నారు. అయితే ఈ ముగ్గురు గతంలో బిజెపి పార్టీలో ఉన్నవారే. తీన్మార్ మల్లన్న 2021లో బిజెపిలో చేరి, తిరిగి 2023లో హస్తం గూటికి చేరారు. గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. రాకేశ్ రెడ్డి 2013లో బిజెపి లో చేరి బిజెవైఎం లో అనేక పదవులు చేపట్టి ఈ ఏడాదే బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఒకప్పుడు ఒకే పార్టీలో మిత్రులుగా ఉండి ఇప్పుడు పలు పార్టీల ద్వారా ప్రస్తుత ఎంఎల్సీ ఎన్నికలలో ప్రత్యర్థులుగా పోటీలో ఉండటంతో ఎవరు విజ యంసాధిస్తారనేవిషయం చర్చనీయాంశంగా మారింది.

# తీన్మార్ మల్లన్నను గెలిపించుకోవాలి

ఎమ్మెల్యే కుంభం

భువనగిరిలో కాంగ్రెస్ సనాహక సమావేశం



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** నల్గొండ, వరంగల్, ఖమ్మం ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక వైయస్సార్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తీన్మార్ మల్లన్న స్థానిక శ్రీ లక్ష్మీ నరసింహస్వామి డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసిన స్థానికుడని, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకోవాలని పట్టభద్రులను కోరారు. మల్లన్న గెలుపే లక్ష్యం గా కార్యకర్తలు నాయకులు ముందు కు పోవాలన్నారు. మండలాల వారిగా పట్టభద్రుల లిస్టులు తయారు చేశామని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం చేయాలన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలోపే హామీలు నెరవేర్చామని చెప్పారు. మహిళలకు ఉచిత ప్రయాణం, 500 కి గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నట్లు చెప్పారు. ఆగష్టు లో రైతులకు రెండు లక్షల రుణమాఫీ సిఎం రేవంత్ రెడ్డి చేయనున్నట్లు చెప్పారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయం అన్నారు. కార్యకర్తలు కష్టపడి పనిచేశారని 20వేల మెజారిటీ వస్తుందన్నారు. 2017లో మల్లన్న పోటీ చేస్తే నేను ప్రతి మండలం తిరిగి ప్రచారం చేశానని చెప్పారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, టిపిసిసి డెలిగేట్ రవి కుమార్, కౌన్సిలర్ ప్రమోద్ కుమార్, మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, ఎంపీపీ నిర్మల, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మధ్యలోని ఎర్త్ వైర్‌ను తొలగించాలి

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:**రోడ్డు మధ్యలో ఉన్న ఎర్త్ వైర్‌ను తొలగించాలని భువనగిరి పట్టణ ట్రాన్స్కో ఏఈ కార్యాలయంలో సబ్ ఇంజనీర్ వి.గౌతమికి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు. భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీ 1వ వార్డు స్మశాన వాటిక దగ్గర సిసి రోడ్ మధ్యన ఎర్త్ వైర్ ఉన్నది ఎర్త్ వైర్ వలన రహదారి వెంట వెళ్లే వాహనాలకు అలాగే పాదచారులకు ప్రమాదకరంగా మారింది. స్థలాన్ని పరిశీలించి రోడ్డు మధ్యలో ఉన్న ఎర్త్ వైర్లు తొలగించి ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా చూడాలని మెమోరాండం అందజేశారు. సబ్ ఇంజనీర్ సానుకూలంగా స్పందించి తొలగిస్తామనిహామీఇచ్చారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వస్తువుల అభిలాష్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి చింతల మల్లేశం ఉన్నారు.



## ఎన్నికల విధివిధానాలపై చర్చ

**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):**బీజేపీ ఆత్మకూరు మండల పార్టీ ఆఫీస్‌లో గజరాజ్ కాశినాథ్ ఆధ్వర్యంలో ఈ నెల 27 తారీకు జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ సన్నాహక సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం,రాష్ట్ర నాయకురాలు కరుణ హాజరై ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన విషయాలు,విధి విధానాల పైన చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొట్టు అబ్బయ్య గారు,జిల్లా అధికార ప్రతినిధి బొబ్బలా ఇంద్రారెడ్డి ,కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ,మండల ప్రధాన కార్యదర్శి తవిటి రాంరెడ్డి,ఎస్‌సి మోర్చ మండల అధ్యక్షులు మేడి సాగర్ గారు,సీనియర్ నాయకులు యస వెంకట్‌రెడ్డి, లోడి వెంకటయ్య, మచ్చ చారి, సూర్య, మహేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్నను గెలిపిద్దాం



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండల కాంగ్రెస్ సీనియర్ నాయకు డు, మాజీ జడ్పీటీసీ జినుకల వసంతప్రభాకర్ దంపతుల వివాహ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని దంపతులకు గజమాల వేసి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే పట్టభద్రులను కోరారు. ఎంపీపీ పూస బాలమణినరసింహ, ఎంపీటీసీ ఎండి.రేహాన్, నాయకులు చామల శ్రీనివాస్, పున్నా రమేష్, ఎండి.జమీరొద్దిన్, గోదాసు పృథ్వీరాజ్, జిల్లా వెంకటేశం, గుత్తా నర్సిరెడ్డి, ఎండి.అక్రమ్, ఆకవరపు మధుబాబు, గాదె శోభారాణి, రామిని రమేష్, సాల్వేరు లింగం, వనం భిక్షపతి, అప్సాం, చిల్లర కైలాసం, బొడ్డు శంకరయ్య, ఎండి.నాసర్, ప్రవీణ్, బషీర్‌బేగ్, మాంద్ర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## 25న హెచ్ఆర్సిఐ వార్షికోత్సవం

**ప్రజాపక్షం/వలిగొండ :** హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా( హెచ్ఆర్సిఐ) ద్వితీయ వార్షికోత్సవాన్ని జయప్రదం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా హెచ్ఆర్సిఐ మీడియా కార్యదర్శి గన్నెబోయిన నర్సింహా కోరారు. ఆయన మాట్లాడుతూ హక్కులు కర్తవ్యాలపై అవగాహన కల్పిస్తూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ దేశానికి సేవలు అందించడంలో తనదైన ముద్రను వేసుకుందని పేర్కొన్నారు. ఈనెల 25న హెచ్ఆర్సిఐ వార్షికోత్సవం విశాఖ పట్నం సింహాచలం ఎస్ఎస్ఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ముఖ్య అతిథులుగా హెచ్ఆర్సిఐ జాతీయ అధ్యక్షులు చెన్నుపాటి శ్రీకాంత్, జాతీయ ప్రధాన కార్యదర్శి నందం నరసింహారావు హాజరవుతున్నారని అన్నారు.ఈ వార్షికోత్సవంలో హెచ్ఆర్సిఐ ద్వారా బాధితులకు అండగా నిలిచిన వారికి సన్మానించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి హెచ్ఆర్సిఐ ఆయా రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొంటారని సంస్థ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై ఈ ద్వితీయ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కెవిటి స్పోర్ట్స్‌క్లబ్ ఆదర్శం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** రాష్ట్ర స్థాయిలో ఎన్నో క్రీడా పోటీలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించుటలో యువజన సంఘాలకు కేవీటి స్పోర్ట్స్ క్లబ్ ఆదర్శమని ఆ సంఘం అధ్యక్షుడు కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం అన్నారు.సోమవారం కర్నాటి వెంకటేశం 57వ జయంతి పురస్కరించుకొని కేవీటి స్పోర్ట్స్ క్లబ్ 35వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. కేవీటి కోవెలలో యజ్ఞం నిర్వహించారు. గత 30 సంవత్సరాల నుండి క్రీడలు, సామాజిక, సంక్షేమ సేవా కార్యక్రమాలు పదివేలకు పైగా నిర్వహించారు. ఈ సందర్భంగా2023 24ఎస్ఎస్‌సి పరీక్ష ఫలితాలలో జిపిఎ 10 సాధించిన ఉత్తమ విద్యార్థులకు సన్మానం చేసి నగదు ప్రోత్సాహక బహుమతిని అందజేశారు.పేదలకు బియ్యం పంపిణీ చేశారు. ఏ ఉమాశంకర్, రాజా రమేష్,పి కృష్ణ కుమార్, తడక యాదగిరి ,మహేష్, గౌతమి స్కూల్ ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/చండూరు:** చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని చేనేత పరిరక్షణ సేవా సమితి అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్ ఆధ్వర్యంలో సోమవారం చండూరు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. చేనేత త్రిఫ్ట్ ఫండ్, చేనేత మిత్ర తో పాటు ఇతర అన్ని పథకాలను అమలు చేయాలని కోరారు. గుర్రం భిక్షమయ్య, పులిపాటి ప్రసన్న, కోమటి వీరేశం, రావిరాల శ్రీను, కర్నాటి శ్రీనివాసులు , రాపోలు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ పట్టభద్రుల సమస్యల పట్ల గళమెత్తే వ్యక్తికి మద్దతుగా ఉండండి...



**ప్రజాపక్షం/దేవరకొండ:** వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా సోమవారం దేవరకొండ పట్టణంలోని ఎల్ఐసి ఆఫీస్, ఎస్‌బిఐ బ్యాంక్‌లో పట్టభద్రుల ఓటును అభ్యర్థించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్‌లాలునాయక్ హాజరై మాట్లాడుతూ వరంగల్, ఖమ్మం, నల్గొండ మండలి బిజెపి అభ్యర్థిగా గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి క్రమ సంఖ్య ఒకటిలో మొదటి ప్రధాన్యత ఓటు వేసి ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వ పక్షాన నిలిచి దేశ యువత భవిత కోసం, భారత దేశ ప్రతిష్టను పెంచడం కోసం అవిశ్రాంతంగా పనిచేసే మోడీకి మద్దతునిచ్చే పట్టభద్రులుగా ఈ ఉప ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రుల పక్షాన నిలబడి, మీ డిమాండ్లను నెరవేర్చడం కోసం, హక్కులను కాపాడడం కోసం పనిచేసే గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎస్సి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరి నర్సింహా, నేతాల వెంకటేష్, సినియర్ నాయకులు నక్క వెంకటేష్, భాస్కర్, సహదేవ్, హరి, శ్రీశైలం, వెంకటయ్య, పాల్గొన్నారు.

## చెరుకుపల్లి క్రీడాకారులకు క్రికెట్ కిట్ పంపిణి



**ప్రజాపక్షం/డిండి:** ఎన్ఎస్‌యూస రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని చెరుకుపల్లి గ్రామ క్రీడాకారులకు క్రికెట్ కిట్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తూం సుమిత్‌రెడ్డి, ఎస్సి సెల్ అధ్యక్షులు అవుట మల్లేష్, సిపిఐ నాయకులు గోవర్ధన్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ప్రేమ్‌కుమార్, రాంరెడ్డి, సత్య, సోమయ్య, వహిద్, చాంద్, శ్రీను, శేఖర్, ప్రదీప్, విజయ్, శ్రీను పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించండి...



**ప్రజాపక్షం/డిండి:** ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎంఎల్‌సి ఉప ఎన్నికల్లో సిపిఐ, సిపిఐ ప్రజా సంఘాలు బలపరిచిన కాంగ్రెస్ ఎంఎల్‌సి పట్టభద్రుల అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిపిఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి సోమవారం మండల పట్టభద్రులను కోరారు. స్థానికంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులను ఓడించి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని అందుకోసం సిపిఐ, ప్రజా సంఘాలు, కాంగ్రెస్ , అనుబంధ సంఘాలు కృషి చేయాలని సూచించారు. సిపిఐ శ్రేణులు మల్లన్న గెలుపుకైపకడ్బందిగాపనిచేయాలని సూచించారు.

# అక్రమ రిజిస్ట్రేషన్‌లపై డిఎల్‌పిఓ విచారణ



**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మున్సిపాలిటీలో తప్పుడు ధృవీకరణ పత్రాలు జారీ చేసిన సృష్టించి అక్రమంగా ధృవీకరణ పత్రాలు జారీచేసిన అప్పటి చండూరు పంచాయితీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని చండూరు రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ , జర్నలిస్టు తండు సాగర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదుపై సోమవారం చండూరు ఎంపిడిఓ కార్యాలయంలో డివిజినల్ పంచాయితీ అధికారి వెంకటేశ్వర్లు విచారణ నిర్వహించారు. తప్పుడు నివాస ధృవీకరణ పత్రాలు సృష్టించిన పంచాయితీ కార్యదర్శి ని ఏ విధంగా నివాస ధృవీకరణ పత్రాలు జారీ చేశావో పూర్తి రికార్డులు హాజరు కావాలని డిఎల్‌పిఓ నోటీసులు జారీ చేసినటప్పటికి పంచాయితీ కార్యదర్శి మాత్రం ఏలాంటి రికార్డులు , ఆధారాలు లేకుండానే విచారణకు హాజరైయాయ్యారు. ఫిర్యాదుదారులు అన్ని రికార్డులు ఆధారాలతో విచారణకు హాజరు కావడం జరిగింది. అట్టి ధృవీకరణ పత్రాలు ఇంటి నెంబర్‌లను చండూరు గ్రామ పంచాయితీగా ఉన్నప్పుడు 8సంవత్సరాల క్రితం ధృవీకరణ పత్రాలు తీసుకొని రిజిస్ట్రేషన్ మాత్రం 2024లో చేసుకోవడం పట్ల డిఎల్‌పిఓ అనుమానం వ్యక్తం చేశారు.. గ్రామ పంచాయితీగా ఉన్నప్పుడు కాని, మున్సిపాలిటీలో కాని ఇలాంటి ఇంటి నెంబర్లు రికార్డులలో ఎక్కడ నమోదు కాలేదు. ఇట్టి సమాచారంపై రెండు రోజులలలో నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు సమర్పించి జరిగిన అక్రమాలపై చర్యలు తీసుకోవడం జరుగుతందని విచారణాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండిడిఓ అనురాధ, జర్నటిస్టులు వంగూరి నగేష్, కంచర్ల అంజయ్య, ఎజాజుద్దీన్, సంగెపు మల్లేష్, గంట శ్రీను, జక్కలి నాగరాజు, కర్నాటి వెంకటేశం, రమేష్ తదిపాల్గొన్నారు.

## బిజెపి 12 పార్లమెంట్ స్థానాలు గెలుచుకుంటుంది



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ఇటీవల రాష్ట్రంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్లమెంట్ 12 స్థానాలను గెలుచుకుంటుందని మాజీ మంత్రి,బిజెపి జాతీయ నాయకులు ఈటెల రాజేందర్ ధీమా వ్యక్తం చేశారు.బిజెపి బలపర్చిన నల్లగొండ,ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని పట్టణంలోని జివిపి ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఆరోపించారు.2లక్షల రుణమాఫీ నేటి వరకు జరగలేదని ఆరోపించారు.అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభ్వుం పూర్తిగా విఫలం చెందిందన్నారు.పార్లమెంట్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని హామీలు అమలు చేయడం జరుగుతుందని ప్రజలను రేవంత్‌రెడ్డి మోసగించారన్నారు.మాజీ ఎమ్మెల్యే, నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇసుక,మట్టి మాఫియా పెరిగిపోయిందని ఆరోపించారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యారెడ్డి,వరుణ్‌రెడ్డి, చల్లా శ్రీలతా రెడ్డి,అంబళ్ల నరేష్‌గౌడ్,గుండెబోయిన వీరబాబు,బాల వెంకటేశ్వర్లు,పోకల వెంకట్వేర్లు, ఇంటి రవి, విజయ్, అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రల్లో సామాగ్రి సిద్ధం చేయాలి



**ప్రజాపక్షం/నల్లగొండటౌన్:** నల్లగొండ, వరంగల్,ఖమ్మం శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నిక పోలింగ్, కౌంటింగ్ లకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్,పట్టభద్రుల ఉపఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన అధికారులను ఆదేశించారు. సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్ ,ఓట్ల లెక్కింపు ఏర్పాట్లపై నోడల్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఈనెల 22న నల్లగొండ, సూర్యాపేట జిల్లాల పోలింగ్ సిబ్బందికి కౌంటింగ్ శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని, ఇదేవిధంగా అవసరమైతే అన్ని 12 జిల్లాల్లో సైతం శిక్షణ నిర్వహించేలా చూడాలని కోరారు. 24వ తేదీన పిఓ,ఏపిఓ, సూక్ష్మపరిశీలకులకు 2 వ విడత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, రెండో విడత రాండమైజేషన్ సైతం అదే రోజు ఏర్పాటు చేయాలన్నారు. ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు 5 వ తేదీ ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందని, ఓట్ల లెక్కింపులో హాజరయ్యే సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాల్సిందిగా ఆదేశించారు. బ్యాలెట్ బాక్స్ లను సంసిద్ధం చేయడం, బ్యాలెట్ పేపర్, పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు, ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి సిద్ధం వంటి వాటిని సిద్ధం చేసుకోవాలని, ఈనెల 20 నుండి 25 వరకు నల్గొండ జిల్లాకు సంబంధించి నల్లగొండ జిల్లా కేంద్రంలోని కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఓటర్ ఫసిలిటేషన్ కేంద్రంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చని ఆమె తెలిపారు. రెవిన్యూ ఆధనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్,ఆర్డీవో రవి, డిఎస్పి ,జిల్లా అధికారులు, ఈ సమావేశానికి హాజరయ్యారు.

## లక్ష్యసాధనకు కృషి చేయాలి



**ప్రజాపక్షం/నల్లగొండటౌన్:** నల్లగొండ,వరంగల్,ఖమ్మం శాసనమండలి పట్టబద్రుల ఉప ఎన్నికల పోలింగ్ సిబ్బందికి మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి మెమోరియల్ జూనియర్ కళాశాలలో నిర్వహించినట్లు ఎమ్మెల్సీ ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎలాంటి తప్పులు జరగకుండా పోలింగ్ ను పకడ్బందీగా నిర్వహించాలని ఆయన కోరారు. సోమవారం నిర్వహించిన మొదటి విడత పోలింగ్ శిక్షణ కార్యక్రమానికి ఎఫ్ ఎస్ టి, ఎం సి సి బృందాలు, జోనల్ ఆఫీసర్లు,పి ఓ, ఏపీవోలు ఉన్నారు. కాగా ఎఫ్ఎస్ టి బృందంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఒక బృందం, ఎం సి సి బృందంలో ఎంపీడీవో, మున్సిపల్ స్థాయిలో మున్సిపల్ కమిషనర్, జోనల్ అధికారులుగా తహసిల్దార్లు ఉన్నారు .మొత్తం 97 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 232 మంది పిఓ,పిఓలకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి శిక్షణ నోడల్ ఆఫీసర్ తో పాటు, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, మాస్టర్ ట్రైనర్లు హాజరయ్యారు

## డిగ్రీ పరీక్షలు వాయిదా

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** ఈ నెల 27న జరగవలసిన డిగ్రీ రెండు మూడు సెమిస్టర్ల పరీక్షలను గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్ల నేపథ్యంలో వాయిదా వేస్తున్నట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా జి ఉపేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలో జరుగుతున్న డిగ్రీ పరీక్షల్లో ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా నిర్వహణ తేదీల్లో స్వల్ప మార్పులు చేసినట్లు ఆయన తెలిపారు. 27న జరగవలసిన రెండు మరియు మూడవ సెమిస్టర్ రెగ్యులర్ మరియు బ్యాక్ లాగ్ పరీక్షలను జూన్ 13న నిర్వహించనున్నట్లు తెలియజేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జెడ్పిచైర్మన్



**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వస్తాకొండూరు గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం జెడ్పి చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వస్తాకొండూరు గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో పేరుకుపోయిన ధాన్యం రాసులను త్వరితగతిన అధికారులు తూకం వేసి కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట అమ్ముకుందామని వస్తే ప్రభుత్వం అధికారుల నిర్లక్ష్యంతో రైతులు తీసుకువచ్చిన ధాన్యం కేంద్రాల వద్ద నెలల తరబడి ఉండడంతో ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలకు రైతులు తీసుకువచ్చిన ధాన్యం మొత్తం తడిసి ముద్దై రైతులు అమ్ముకునే పరిస్థితి లేకపోవడం బాధాకరం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని వస్తాకొండూరు గ్రామంలోని కేంద్రంలో పూర్తిగా అధికారులు నిర్లక్ష్యం వహించడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్న పరిస్థితి. ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ కు ఫోన్ ద్వారా సమాచారం అందించడంతో కలెక్టర్ సమస్యను పరిష్కరించడానికి తక్షణమే కృషి చేసి అధికారులను అప్రమత్తం చేస్తామని తెలిపారు. త్వరిత గతిన ధాన్యం కొనుగోలు చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఏ బూడిద బిక్షమయ్యగౌడ్, మాజీ జెడ్పిటిసి రామకృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, నాయకులు నరేందర్, సోమన్న, శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య పాల్గొన్నారు.

## మెట్రోలజి ఆధ్వర్యంలో పెట్రోల్ బంకుల తనిఖీలు



**ప్రజాపక్షం/కొండమల్లేపలి:** ప్రపంచ మెట్రోలజీ డే సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని పలు పెట్రోల్ బంకులలో జిల్లా లీగల్ మెట్రోలజీ అధికారి పి. రామకృష్ణ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. వినియోగదారుల కోరిక మేరకు పెట్రోల్ బంకులలో 5లీటర్ల క్యాన్‌తో వారి సమక్షంలో డెలవరీలు చెక్ చేసి వినియోగదారులకు తూనికలు, కొలతలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెట్రోల్ బంకులు, ఐరన్ హర్డ్‌వేర్, సిమెంట్ వ్యాపారస్తులు అమ్మే వస్తువులపై మ్యాన్‌ఫ్యాక్చరింగ్‌అడ్రస్, రిటైల్ ప్రైస్, మ్యాన్‌ఫ్యాక్చరింగ్ డేట్, బెస్ట్ బిఫోర్ వంటి ప్యాకేజ్ నిబంధనలు పాటించకపోతే దుకాణ యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఎమ్మెల్సీగా ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించండి



**ప్రజాపక్షం/చండూరు:** వరంగల్ , ఖమ్మం, నల్లగొండ పట్టభధ్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గుజ్జల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ చండూరు మున్సిపాలిటీలో ఓటర్లను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు సోమ నర్సింహ్మా, కోమటి వీరేశం, పందుల సత్యంగౌడ్, బోడ ఆంజనేయులు, భూతరాజు శ్రీహరి, మాదగోని స్వామి, శ్రీధర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.